పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# సెప్టెంబర్ 06న జిల్లా సమీక్షా సమావేశం




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, సెప్టెంబర్ 02 :** జిల్లా సమీక్షా కమిటీ సమావేశం (డి.ఆర్.సి.) సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా ఇంఛార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అధ్యక్షతన కలక్టరేట్ లో జరగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపా రు. జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

# చింతపల్లిలో పవన్ కళ్యాణ్ జన్మదినం, రక్తదాన శిబిరం

**జనసేన కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో మానవతా కార్యక్రమం**






**చింతపల్లిపెన్ పవర్ సెప్టెంబర్ 2:–**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల జనసేన పార్టీ కార్యకర్తలు మరియు అభిమానుల ఆధ్వర్యంలో ఓ వినూత్న మానవతా కార్యక్రమం రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి బ్లడ్ 50 యూనిట్లు సేకరించడం జరిగింది బ్లడ్ సేకరించిన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయలు ఒక సంవత్సరం పాటు లైఫ్ ఇన్సూరెన్స్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుర్ల వీరేంద్ర కుమార్ గడ్డం నాని గాజుల శ్రీను ముసాడ రామ ఎస్.కె ఇస్మాయిల్ పెదపూడి మధు ఎర్రం శెట్టి తరుణ్ జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ చింతపల్లిలోనే నెలకొల్పాలి



- మైదాన ప్రాంతానికి తరలింపు గిరిజనులకు అన్యాయం
- అంటున్న నేతలు.
- వైకాపా మండల ప్రధాన కార్యదర్శి బెన్నిబాబు, తమ్మెంగుల సర్పంచ్ లక్ష్మయ్య

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 2 :–**కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను చింతపల్లిలోనే నెలకొల్పాలని, మైదాన ప్రాంతంలో ఏర్పాటు చేయాలనుకునే ప్రభుత్వ ఆలోచనను. విరమించుకోవాలని చింతపల్లి వైకాపా మండల ప్రధాన కార్యదర్శి బెన్నిబాబు, తమ్మెంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య అన్నారు. మంగళవారం దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైకాపాకు చెందిన పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్, కొత్తపాలెం సర్పంచ్ వనగల సోమరత్నం, వైస్ సర్పంచ్ పాంగి మోహన్ రావు, ఎర్రబొమ్మల సర్పంచ్ లోతా పండయ్య, కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యులు బొండా సింహాచలం ఇతర నాయకులతో కలిసి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను మైదాన ప్రాంతమైన అనకాపల్లి జిల్లా, మాకవరపాలెం మండలంలోని శెట్టిపాలెంలో ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఆలోచనపై వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాఫీ ఉత్పత్తికి ప్రధాన కేంద్రమైన చింతపల్లిలోనే ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. దీనివల్ల స్థానిక రైతుల శ్రమకు సరైన గుర్తింపు లభించడంతో పాటు, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు. మెరుగుపడతాయని అన్నారు. ఇప్పటికే ఉద్యోగ అవకాశాలు లేక వందలాది గిరిజనులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం యూనిట్‌ను మైదాన ప్రాంతంలో ఏర్పాటు చేయడం గిరిజనుల ప్రయోజనాలకు విరుద్ధమని అన్నారు. ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, కూటమి ప్రభుత్వం మన్యం ప్రాంత అభివృద్ధికి నిరోధకంగా మారుతోందని వారంతా ఆరోపించారు. స్థానిక గిరిజనుల ఆశలను, అవసరాలను విస్మరించి, ప్రాసెసింగ్ యూనిట్‌ను తరలించడం అన్యాయమని, ఈ నిర్ణయాన్ని వెంటనే పునఃపరిశీలించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయంపై వెనక్కి తీసుకోకపోతే పార్టీలకతీతంగా, గిరిజన సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు మోరి రవి, యూత్ అధ్యక్షులు పాపిడి రాజు, సీనియర్ నాయకులు కొర్ర బాలరాజు, వెలుసూరి సింహాచలం, సుంద్రు చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయిలో పోర్టుల ఆధారంగా లోజిస్టిక్స్ హబ్ గా ఏపీ





- లోజిస్టిక్స్, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ లు త్వరలోనే
- లోజిస్టిక్స్ రంగం ఆర్థికాభివృద్ధికి కీలకం సీఎం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, సెప్టెంబర్ 02 :**రాష్ట్రాన్ని తూర్పు తీర గేట్వేగా అభివృద్ధి చేసి, అంతర్జాతీయ ప్రమాణాలతో లోజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు ప్రకటించారు. ఇందుకోసం రాష్ట్రంలో లోజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ స్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.

ఇక్కడ గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్ ఫర్మేషన్ మేరిటైమ్ గేట్వే సంయుక్తంగా నిర్వ హించిన ఈస్ట్ కోస్ట్ అండ్ లోజిస్టిక్స్ సమ్మిట్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ, పోర్ట్ ఆధారిత షిప్పింగ్ ఇండస్ట్రీ నిపుణులు 20 మంది సభ్యులతో సలహా కమిటీని ఏర్పాటు చేసి, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ లోజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

లోజిస్టిక్స్ రంగం ఆర్థికాభివృద్ధిలో, ఉపాధి సృష్టిలో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో జి ఎస్ డి పి లోజిస్టిక్స్ రంగం వాటా ఒక్క శాతం మాత్రమే ఉందని, దీన్ని మూడు శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపా రు. ఇప్పటికే ఆరు పోర్టులు, మరో నాలుగు నిర్మాణంలో ఉండటంతో పాటు, రాష్ట్ర తీరరేఖ 1050 కిలోమీటర్ల పొడవున ప్రతి 50 కిలోమీ టర్లకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నామని వివరించారు.

దేశంలో సముద్ర కార్గో రవాణాలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని, తెలంగాణ, మహారా ష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు కూడా తమ సముద్ర రవాణా కోసం ఏపీ పోర్టులపైనే ఆధారపడి ఉన్నాయని సీఎం అన్నారు.

దుగరాజుపట్నం, మచిలీపట్నం వంటి పోర్టుల వద్ద షిప్ బిల్డింగ్, కంటెయినర్ రిపేర్, షిప్ రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడమే కాకుండా రక్షణ నౌకల మరమ్మతులకు సౌకర్యాలు కల్పించనున్నట్టు వెల్లడించారు. డిజిటల్ లోజిస్టిక్స్ ప్లాట్‌ఫాం, కార్గో ట్రాకింగ్ సదుపాయాలు కల్పించడం, ప్రధాన పోర్టులకు రోడ్డు, రైలు, వాయు రవాణా అనుసంధానం కల్పించడంపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

భవిష్యత్తు లోజిస్టిక్స్‌దేనని, దుబాయ్, సింగపూర్ మాదిరిగా పోర్టులను పరిశ్రమలతో అనుసంధానం చేసి రవాణా ఖర్చు తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం భారతదేశంలో లోజిస్టిక్స్ ఖర్చు 13 శాతం ఉంటే, ఇతర దేశాల్లో అది 8 శాతం మాత్రమేనని గుర్తు చేశారు.

రవాణా ఖర్చును తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంతర్గత జల రవాణా అభివృద్ధి పై కూడా దృష్టి సారిస్తోందని, కాకినాడ%–%చెన్నై మధ్య రవాణాకు ఉపయోగించిన బకింగ్‌హామ్ కాలువను మళ్లీ చురుకుగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు.

రాష్ట్రం నీటి భద్రత కల్పిస్తున్న ఏకైక రాష్ట్రమని, నదుల అనుసంధానంపై కృషి చేస్తున్నామని, విశాఖపట్నం మహిళలకు అత్యంత సురక్షిత నగరమని, త్వరలో డేటా సెంటర్ ఏర్పాటుతో ఇది ప్రధాన టెక్నాలజీ హబ్‌గా అవతరిస్తుందని సీఎం తెలిపారు. పరిశ్రమల భవిష్యత్తు అవసరాలను తీర్చేందుకు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

ముందుగా ముఖ్యమంత్రి షిప్పింగ్, లోజిస్టిక్స్ రంగాల సీఈవోలతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం రెండు పుస్తకాలను ఆవిష్కరించి, ఎయిర్ కార్గో ఫోరమ్ ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్‌ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధనరెడ్డి, దోళ బలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, జి ఎఫ్ ఎస్ టి వైస్ చైర్మన్, డైరెక్టర్ ఎస్పీ టక్కర్, అధికారులు పాల్గొన్నారు. మేరిటైమ్ గేట్వేకు చెందిన రాంప్రసాద్ రవి ఆహ్వానం పలికారు.

# విజయనగరం ఈగల్ బృందం అవగాహన కార్యక్రమం



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఆగస్టు 02 :**విజయనగరం రూరల్ పరిధిలోని కొండకరకం జెడ్పీ హైస్కూల్‌లో ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈగల్ హెడ్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు భవిష్యత్తును నాశనం చేస్తాయి. అలవాటు పడితే బయట పడటం కష్టం. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలి. అవసరమైతే డీ–అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స పొందవచ్చు అన్నారు. గంజాయి, మత్తుపదార్థాల గురించి సమాచారం ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా



**ములగాడ, పెన్ పవర్, సెప్టెంబర్ 02 :**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు జీవీఎంసీ పరిధి పశ్చిమ నియోజకవర్గ 59వ వార్డులో సోమవారం యువత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు లో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ వేడుకలకు రాష్ట్ర వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చల్లారపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**పద్మనాభం, పెన్ పవర్, సెప్టెంబర్ 02 :** ఘనంగా వైయస్సార్ వర్ధంతి పద్మనాభం మండలంలో వైయస్సార్ విగ్రహానికి మండల స్థాయి నాయకులు వివిధ గ్రామస్థాయి నాయ కులు పాల్గొని పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన మండల ఎంపీపీ గ కే రాంబా బు జెడ్పిటిసి సభ్యులు ఎస్ గిరిబాబు ఈ కార్య క్రమానికి వైయస్సార్ నాయకులు జీవీకే వర్మ. కె నారాయణ రావు. బి సత్యనారాయణ ఏ. అప్పారావు రామకృష్ణ సత్యనారాయణ గ్రామ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆపన్నులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చేయూత



**గాజువాక పెన్ పవర్, సెప్టెంబర్ 02:**మహావిశాఖ నగరపాలక సంస్థ 85 వ వార్డు అగనంపూడి ప్రాంతంలో కుటుంబంతో నివాసముంటున్న పొట్లూరి నిర్మల అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం సహాయం కోసం ఎదురుచూడడం చూడడంతో పార్టీ శ్రేణులు అధినాయకత్వానికి సహాయం కొరకు అర్జీ పెట్టించడంతో ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి మంజూరైనటువంట మూడు లక్షల ముప్పై వేల రూపాయలు చెక్కును పార్టీ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులు అంద చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు అందజేత



**గాజువాక పెన్ పవర్, సెప్టెంబర్ 02:**ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 69వ వార్డు రెడ్డి తుంగలాం గ్రామానికి చెందిన సుగ్గ రాముఅనే ఆరోగ్య సమస్యతో ఉన్న బాధితునికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు సహకారంతో ఆర్థిక సహాయం చెక్కును 69 వవార్డు కూటమి నాయకులు అందజేశారు , కార్యక్రమంలో కరణం ముత్యాలనాయుడు, వార్డు ముఖ్య నాయకుడు, వార్డ్ అధ్యక్షుడు అలమండ రాజు, అక్కిరెడ్డి శీను , జన సైనికుడు కంచిపాటి ప్రకాష్ గోపి శెట్టి గోపాల్. సాలాపు మురళి. మరియు కూటమి కార్యకర్తలు మహిళలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ



**గాజువాక: పెన్ పవర్, సెప్టెంబర్ 02:**జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జనసైనికులు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జీవీఎంసీ 65వ వార్డు జనసేన పార్టీ యువ నాయకుడు ఢిల్లీ సనపల ఆధ్వర్యంలో అవార్డు పరిధి సంజీవ్ కాలనీ ప్రాంతంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్లు మరియు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ సనపల మాట్లాడుతూ తమ అధినేత, జన సైనికుడు పవన్ కళ్యాణ్ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా వారి చూపించిన సన్మార్గంలోనే నడుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి గొప్ప, ఉత్తమ నాయకుడికి అభిమానగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ ప్రభాకర్, భాగ్యలక్ష్మి, 65వ వార్డు జనసైనికులు మజ్జి వాసు, అనిల్ కుమార్, 74వ వార్డు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి సంతోష్ కుమార్, సేనాపతి మహాలక్ష్మి నాయుడు, మూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## పేద మహిళకు వాసుపల్లి రూ.ఐదు వేల సహాయం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 02. :**జీవీఎంసీ 36వ వార్డులోని సాన అలివేలు మంగకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఉద్యోగం కోల్పోవడంతో మానసిక సమస్యలు ఎదుర్కొన్న ఆమె ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న వాసుపల్లి, ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పు డూ తోడుంటానని వాసుపల్లి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైయస్సార్ 16వ వర్ధంతి పురస్కరించుకొని ఘన నివాళులు అర్పించిన వైసీపీ శ్రేణులు





**గాజువాక పెన్ పవర్, సెప్టెంబర్ 02:**జీవీఎంసీ 75 వ వార్డ్ పెదగంట్యాడ జంక్షన్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 75 వ వార్డు అధ్యక్షుడు గొందేసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యుడు గాజువాక తిప్పల నాగిరెడ్డి గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి 2003లో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఈ ఐదు కోట్ల ప్రజల కష్టాలను పాదయాత్ర ద్వారా తెలుసుకొని ఒకసారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని ఈ రాష్ట్ర ప్రజలకు కోరడం జరిగింది ప్రజలందరూ కూడా ఆయనకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారు అనంతరం ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు మేనిఫెస్టోలో పెట్టిన పథకాలు అమ్మ ఒడి, ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం, రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదవాడు కార్పొరేటర్ హాస్పటల్లో ఇటువంటి సౌకర్యాలని కల్పించిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన ఆశయాలు నెరవేర్చడానికి తండ్రి మించి తనయుడుగా రాజశేఖర్ రెడ్డి కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా ముఖ్యమంత్రిగా 2019లో అవకాశం కల్పించారు ఆ నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారు ఈ రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు అందిస్తూ వాలంటరీ గాని, సచివాలయం వ్యవస్థ , ఈ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ తుంగలో తొక్కుతూ ప్రజల మోసం చేస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులను మోసం చేస్తూ దగా చేస్తూ నిర్వాసితులను మోసం చేస్తూ ఇలాంటి మోసం చేసిన తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలను 2029వ సంవత్సరంలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని అన్నారు .

ఈ కార్యక్రమంలో మారిటిపూడి పరదేశి, 64వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మాల శ్రీనివాస్ రెడ్డి 75 వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొందేసి శ్రీనివాస్ రెడ్డి,గొందేసి మహేశ్వర్ రెడ్డి, కొయ్య భారతి, గొందేసి పైడ రెడ్డి, వెంపడ అప్పారావు, సంపంగి ఈశ్వరరావు, పెట్టా రెడ్డి, మలకలపల్లి వెంకటేష్, గొందేసి పెద్ద రెడ్డి , గేదెల మధుసూదన్ , గొందేసి సుమన్ రెడ్డి, కాకినాడ పెంటరావు, శశిభూషణ్ , తిప్పల గురునాథ్, గొందేసి అప్పల రెడ్డి , పితాని అన్నవరం, వాసు అప్పల రెడ్డి, మారేడుపూడి రాములు, ప్రకాష్, కనితి సురేష్, మొల్లి ఆనంద్ , గొందేసి నాగు, గొందేసి కుంచయ్య రెడ్డి, పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు.





• జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి.

**గుమ్మలక్ష్మి పురం సెప్టెంబర్ 02.పెన్ పవర్.** మండలంలో గల దుడ్డుఖలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గల జర్న హెల్త్ వెల్నెస్ సెంటర్ (హెచ్ డబ్ల్యు సి)ని ఆకస్మికంగా జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి తనికిచేసారు.రికార్డులను పరిశీలించి సిబ్బందికు తగు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఎనీమియా యాక్షన్ కమిటీ మీటింగ్స్ ప్రతినెల మొదటి బుధవారం మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ప్రతి సచివాలయంలో తప్పనిసరిగా జరిగేలా చూడాలని.గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలి,అబా ఐడి క్రియేట్ చేయాలని ఆమె అన్నారు.అనంతరం స్కూల్ కి వెళ్లి పిల్లలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు,ప్రతివారం తప్పకుండా స్కూల్ విజిట్ చేయాలని క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలోవైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్.వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ భాస్కరరావు



**గుమ్మలక్ష్మీపురం,కురుపాం సెప్టెంబర్ 02, పెన్ పవర్.**గ్రామాల్లో జ్వరాలు,వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి,ఏఎన్ఎం,ఆశా వర్కర్లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ భాస్కరరావు ఆదేశించారు.మంగళవారం నాడు మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశాడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఎం,అండ్,హెచ్,ఓ.భాస్కరరావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల,రిజిస్ట్రేషన్లు,గర్భిణీలకు పూర్తిస్థాయిలో అందుతున్న సేవలు,1వ త్రైమాసికం మరియు హై రిస్క్ రిజిస్ట్రేషన్లు,పిల్లల రిజిస్ట్రేషన్లు,పిల్లల ఇమ్యునైజేషన్ గురించి ఆయన సమీక్షంచారు స్వర్ణాంధ్ర కే.పి.ఐ ఇండికేటర్ గూర్చి వైద్యాధికారి సమీక్షించారు.మలేరియా,డెంగు,డయేరియా వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ విజయ మోహన్ మొండెంఖల్ వైద్యాధికారి డాక్టర్ బుద్దేస్,వైద్య సిబ్బంది,ఏఎన్ఎం లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పర్మిట్ రూమ్లకు'పచ్చ జెండా. కోట్లకు పైగా కొల్లగొట్టడమే అజెండా.

## సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ లకు లైసెన్స్ లు



**గుమ్మలక్ష్మీపురం సెప్టెంబర్ 02, పెన్ పవర్.** అందుబాటులో కి తెచ్చిన సీఎం చంద్రబాబు సారధ్యంలో కూటమి సర్కార్.దీనితో పాటు మద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూమ్ లను అనుమతించడం పట్ల కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో- ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నా రావు మండిపడ్డారు.ఈ మేరకు నియోజక వర్గ కేంద్రం కురుపాం లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా మద్యం ఏరులైపారజేస్తూ,ప్రస్తుతం విచ్చేస్తున్న ఆదాయాన్ని వంద రేట్లు రెట్టింపు చేస్తూ,వేలకొలది కోట్ల రూపాయలను రాబట్టుకోనేలా రాష్ట్రంలోనే మొత్తం 3,736 మద్యం దుకాణాలకు సమాంతరంగా 3,736 పర్మిట్ రూమ్ లను ఏర్పాటు చేస్తూ.ఒక్కో పర్మిట్ రూమ్ కు వార్షిక ఫీజు రూ 5 లక్షలు గా నిర్ణయించి,తద్వారా అనదికారికా బార్లుగా పర్మిట్ రూమ్లకు అధికారికంగా ప్రభుత్వమే అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు.ఇక బారీగా మద్యం అమ్మకాలు పెంచడమే గాక,పర్మిట్ రూమ్ లలో ఎం ఆర్ పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడం ద్వార వేలకోట్లకు పైగా కొల్లగొట్టేల కూటమి సర్కారు నిలువ దోపిడికీ తెగబడనుందని కూటమి ప్రభుత్వాధినేత పలుమార్లు చెప్పుకుంటూ విచ్చేస్తున్న సంపద సృష్టి అంటే ఇదేనా అంటూ చిన్నా రావు ప్రశ్నించారు?కాగా,2019 లో రద్దు చేయబడిన పర్మిట్ రూమ్ ల అనుమతి లకు మరలా చంద్రబాబు ప్రభుత్వం ఊపిరిలూదటం మూలం గా నగరాలు,పట్టణాల్లోనే గాక పచ్చని పల్లెలగూ గిరి శిఖర గ్రామాల్లో సహితం ఈ పాటికే విచ్చల విడిగా ఏర్పాటైన బెల్ట్ దుకాణాలు మరింతా పుట్టుకొస్తాయనీ ఆయన ఆందోళన వెల్లబుచ్చారు. దీంతో యువత మద్యం మత్తుతో జోగుతుండడమే గాక,ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు పైన అఘాయిత్యాలు పెచ్చురిల్లే ప్రమాదం అధికం కానున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**ప్రభుత్వ ఆసుపత్రిలో రొట్టె, పండ్లు పంపిణీ**

**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 2 :** జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మంగళవారం మండల కేంద్రంలో 33 పంచాయతీల నుండి పవన్ కళ్యాణ్ అభిమానులు కార్యకర్తలు హాజరై పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అరకు పాడేరు ఇంచార్జ్ గంగులయ్య ఆదేశాల మేరకు రాజేంద్రపాలెం నుండి కొయ్యూరు వరకు బైక్ ర్యాలీ గా వెళ్లి కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు చేరరు పంపిణీ చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడెం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సాగిన బుజ్జ బాబు, ప్రధాన కార్యదర్శి శేషు, సిద్దు, రాజేష్, సాయి, సునీల్,రవి, అబ్రహం, శీను,రాజబాబు సెగ్గే భావన సాయి జయంతి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి కార్యక్రమాలు





- పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి
- జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కేకే రాజు
- నగర పార్టీ కార్యాలయం సాంస్కృతిక విభాగం అధ్యక్షులు మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో
- బీచ్ రోడ్డు పార్కు హెూటల్ జంక్షన్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన ప్రముఖులు
- 13 వ వార్డు రామకృష్ణాపురం వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహావిష్కరణ
- వైయస్సార్ సిపి విశాఖ మహిళా విభాగం అధ్యక్షురాలు రమణి సారధ్యంలో
- 51 వ వార్డు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ అధ్యక్షతన
- వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పలు ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు,ఉచిత వైద్య శిబిరాలు
- పేద మహిళలకు చీరలు వృద్ధులకు దుస్తులు, బియ్యం పండ్లు పంపిణీ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 2:** త్రిఫంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నగర వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మరియు బీచ్ రోడ్ పార్క్ హెూటల్ సమీపంలో గల వైయస్సార్ విగ్రహం వద్ద ప్రముఖులు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో పలువురు రక్తదానం చేశారు. వైసీపీ నగర అధ్యక్షులు పీకే రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాధులందరికీ సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడు వైయస్సార్ అని పేదలు బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి గా ప్రజల గుండెలలో స్థిరస్థాయిగా నిలిచిన మహానయుడని,దశ దిశ నిర్దేశకుడని ఆయన ప్రవేశపెట్టిన పథకాలద్వారా నేటికీ ఆయన పేరు ప్రజలు స్మరించుకుంటున్నారని, వైయస్సార్సీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. రాజన్న ఆశయాలు మరింత ముందుకు తీసుకెళ్లాలరాణి అన్నారు. ప్రస్తుతం వైసీపీ క్యాడర్ నిత్యం ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని సమన్వయంతో అందరూ పార్టీ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమాలు సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్. మళ్లీ అప్పారావు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు.మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తైలాల్ విజయ్ కుమార్ తెప్పల గురుమూర్తి రెడ్డి డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్ పార్టీ కార్యాలయం పర్యవేక్షణ రవి రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి కొండరాజు గాంధీ రాష్ట్రాన్నిబంధ విభాగాల అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ పేర్ల విజయ్ చందర్ బాణాల శ్రీనివాస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జగన్నాథ్ రెడ్డి పార్టీ నాయకులు రంగలు జగన్నాథం పీవీఎస్ఎన్ రాజు ఎల్లంపల్లి రాజబాబు డాక్టర్ ఎనమరాజు సతీష్ వర్మ రవిరాజు నడింపల్లి కృష్ణంరాజు కట్టారి అనిల్ కుమార్ స్వాతి దాస్ రామన్నపాత్రుడు అంబటి శైలేష్ పేడాడ రమణకుమారి సన్నర రవీంద్ర హెూలీ శివరామకృష్ణ బర్కత్ ఆలీ జానపద అప్పారావు దేవరకొండ మార్కండేయులు మౌలా సురేష్ అల్లా దుర్గారావు మంచి మల్లేశ్వరి వండర్స్ శ్రీను శశికళ కార్పొరేటర్లు శశికళ పద్మా రెడ్డి బిఎస్ఎన్ కుమార్ జైన్ వార్డ్ అధ్యక్షులు రవికుమార్ ఉమ్మడి రవి కుమార్ రెడ్డి,గూడపాటి విక్టర్. వంకర బాబురావు. గోవింద్.వానపల్లి ఈశ్వరరావు. ప్రసంగి వాసు.సాగరిక.బేగం వనుము వరలక్ష్మి.దద్దిమి కోటేశ్వరరావు.కొండమ్మ పుణ్యవతి .బంగారు రాజు సురేష్ కనకరాజు.దుర్గారావు. నాయుడు.బాలారావు విమల రామారావు సుబ్బారావు శ్రీనివాస్ కృష్ణంరాజు రాము అప్పలనాయుడు.భాస్కర్ సాయిబాబా.అప్పారావు. మారిక భాస్కరరావు సూరిబాబు మరియు సీనియర్ నాయకులు.పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, సెప్టెంబర్ 2 :** ఒకరోజు పర్యటనలో భాగంగా విశాఖకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మంగళవారం సాయంత్రం తిరుగు ప్రయాణం అయ్యారు.

నోవోటెల్ హెూటల్లో జరిగిన ఈస్ట్ కోస్ట్ మారీటైమ్ అండ్ లాజిస్టిక్స్ సదస్సులో పాల్గొన్న అనంతరం, సాయంత్రం 4:45 గంటలకు కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ నుంచి ఆయన బయలుదేరారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ప్రభుత్వ విప్ గణబాబు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీసీపీ మేరీ ప్రశాంతి, డీసీపీ అడ్మిన్ కృష్ణకాంత్ పాటిల్, ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు సీఈఓ సాయి కాంత్ వర్మ, ఆర్డీవో పి. శ్రీలేఖ, ఎన్టీఆర్ వైద్య సేవల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సీతం రాజు సుధాకర్ తదితర అధికారులు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.



# చంద్రంపాలెం హైస్కూల్ ఆటస్థలానికి రూపు రేఖలు



**భీమిలి ఎమ్మెల్యే గంటా కుమారుడు రవితేజ చొరవ**

**భీమిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 2 :** రాష్ట్రంలోనే అతిపెద్ద విద్యాసంస్థలలో ఒకటైన చంద్రంపాలెం హైస్కూల్ మౌలిక వసతుల అభివృద్ధిపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు కుమారుడు రవితేజ దృష్టి సారించారు. వర్షాకాలంలో నీరు నిలిచి బురద మయమయ్యే ఆట స్థల సమస్య పరిష్కారానికి ఆయన చర్యలు చేపట్టారు.

ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఏఐ, రోబోటిక్స్ ల్యాబ్స్ ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు ఆట స్థల పరిస్థితి గమనించి అసంతృప్తి వ్యక్తం చేశా రు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించడంతో, రవితేజ స్వయంగా పర్యవేక్షణ చేసి పనులు ప్రారంభించారు.

వాన నీరు నిల్వకుండా గ్రావెల్‌తో చదును చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. అదేవి ధంగా సర్వేయర్‌ను పంపించి స్కూల్‌కు సమగ్ర మోడల్ ప్లాన్ సిద్ధం చేయిస్తున్నారు. తరగతి గదులకు అవసరమైన ఫ్యాన్లు, ఫర్నిచర్‌ను గతంలోనే ఆయన అందించారు. భవిష్యత్‌లో హైస్కూల్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామని రవితేజ తెలిపారు.

రూ. 3.23 కోట్లతో నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక సమస్యలను తొలగించి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

# ఆరోగ్య శ్రీ దాత కు ఘన నివాళి...!

- నల్లగొండలో వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 2 :** ఆరోగ్య శ్రీ దాత కు ఘన నివాళులు అర్పించిన మండల వైసీపీ నేతలు. మండలంలోనినల్లగొండ గ్రామంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.దివంగత మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఆయన మరణించినా నేటికీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా బ్రతికే ఉన్నారని పలువురు వక్తలు కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్ బాబు, జెడ్పీటీసీ వారా నూకరాజు, యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అచ్యుత్, వైస్ ఎంపిపిలు అప్పన వెంకటరమణ, అంబటి నూకలమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలాపు సూరిబాబు, సుమర్ల సూరిబాబు,పొట్టికపోతురాజు,మండలఉపాధ్యక్షులు నర్సి కృష్ణ, సోషల్ మీడియా అలాగే మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాడి అచ్చిరాజు, శరభన్నపాలెం సర్పంచ్ సత్యనారాయణ, దివ్యాంగుల జిల్లా సెక్రటరీ వెంకటేష్, పెట్లాగాంధీ,రాంమూర్తి,వారా నూకరాజు (పండు), మూలపేట పీసా ఉపాధ్యక్షలు దేపూరి రాజుబాబు, తిరుపతి, కన్నయ్య, బిత్తరి కళ్యాణం,బుక్క చంటిబాబు, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గని ఈ కార్యక్రమం విజయవంతం చేసారు.

# అడవి తల్లి జోలికొస్తే ఖబడ్దార్...

గిరిజనుల భూములు అమ్మడానికి వీడేవ్వడు కొనడానికి వాడెవ్వడు.





**అరకులోయ పెన్ పవర్ 2 :** ఏజెన్సీ అల్లూరి జిల్లా అరకులోయ నియోజకవర్గం హుకుంపేట బూర్జ గ్రామ పంచాయతీ మజ్జివలస గ్రామాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి స్థానిక బూర్జ,వెంగడ,వాలసి గ్రామపంచాయతీ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. మజ్జివలస గ్రామంలో మంగళవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ బూర్జ పంచాయతీ పరిరక్షణ సమితి అధ్యక్షతన వ్యతిరేక తీర్మానం చేశారు.ఈ పోరాటం సభలో

సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనరస మాట్లాడుతూ

51జీఓ తెచ్చి మన గిరిజనుల భూములు అమ్ముతున్నారు. మన కొండలు అమ్మడానికి వాడు ఎవ్వడు. కొనడానికి వీడు ఎవ్వడూ.

పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు జారీ చేసిన

అడవి బాట పేరుతో గిరిజనులను పవన్ కళ్యాణ్ తీవ్రంగా మోసం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అదాని నవయుగ, కంపెనీలకు భూములు రాసి ఇచారు. అధికార్లో ఉన్నపుడు ఒక్క మాట, అధికారం కోల్పోతే మరో మాట చెపుతున్నారు. పార్టీలక్తీతంగా ఎంపీటీసీ సర్పంచ్ కలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అరకు పాడేరులో వైసీపీ ప్రభుత్వం గెలిపించారు. అభివృధి చేయాలని చెపుతున్నారు.ఎమ్మెల్యే ఎంపీలు పోరాటం చేయాలంటే మీ పదవులకు రాజీనామా చేసి పోరాటం చేయాలని హెచ్చరించారు. జీఓ నెంబర్ 3 రద్దు చేస్తే గతంలో వైసీపీ ప్రభుత్వం మాట్లాడలేదని, నేడు ఉద్యోగం లేక గిరిజన నిరుద్యోగులు ఉద్యోగా అవకాశాలు కల్పించాలని. రిజర్వేషన్, పోతుందనీ, హామీలు కోసం జరుగుతున్న, ఉద్యమం, ప్రజలకు జరుగుతున్న పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ బీజేపీ, టీడీపీ పార్టీలు ఎందుకు గిరిజనులు కోసం మాట్లాడడం లేదని ప్రశ్నించారు. చట్టం 5 షెడ్యూల్ అనుమతి లేదనీ, 1997లో గిరిజనులు అనుమతులు లేకుండా కొండలు అమ్మే హక్కు లేదన్నారు.ఆదివాసి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ

గిరిజనులు సాగు చేస్తున్న భూములకు రాత్రి పూట డ్రోన్ కెమెరాతో సర్వే చేసి సరిహద్దు దిమ్మలు పెడుతున్నారనీ. చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పెదకోట, పెదపాడు, కురిడి. చంద్రబాబు కేబినెట్ సమావేశంలో 51 జీఓ జారీ చేశారని, గ్రామ సభలో గిరిజనులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, 10 మంది 7 ఏళ్ల జీరాయితీ భూములు. ఆదివాసలకు బయభ్రతులు గురిఅవుతుంటే ఎమ్మెల్యేలు, ఎంపిలు జడ్పీటీసీ ఇతరులు జరుగుతున్న తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు.5వ షెడ్యూల్ ఏరియాలో పేషా, గ్రామ సభ అనుమతి లేకుండా సర్వేలు, నిర్మాణం చేసే అధికారాం లేదన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం పై ఎమ్మెల్యే ఎంపిలు స్వస్థలమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలస నష్టం జరుగుతుందని, తీర్మానం చేయాలన్నారు. ఆదివాసి గిరిజన సంఘం ఈ పోరాటానికి అండగా నిలిచిందని బరోసా ఇచ్చారు.ఆదివాసి జిల్లా కార్యదర్శి బాలదేవ్ మాట్లాడుతూ అడవి తల్లి దేవతను ముట్టుకుంటే బాణాలు పెట్టీ తగలాలనీ, ఉద్యోగాలు ఇస్తామని మోసం చేస్తారనీ. ఇది ఎవ్వరు నమ్మకూడదని తెలిపారు. పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి గిరిజనులు భూములు ప్రైవేట్ వ్యక్తులు కట్టబెట్టారని అన్నారు. అదానీ, నవయుగ కంపెనీలు గ్రామలో వస్తె తర్మికోటలని చెప్పారు. ఈ పోరాటం రాష్ట్ర, దేశం వరకు పినిపించాలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే బూర్జ, పంచాయితీ, వాలసి, వెంగడ పంచాయితీ గ్రామాలు జలసాధి అవుతాదనీ తెలిపారు. దొంగ చాటుగా డ్రోన్ కెమెరాతో సర్వే చేసి గిరిజన ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్జ పంచాయతీ పరిరక్షణ కమిటీ కన్వీనర్ మజ్జి సురేష్ కుమార్, సర్పంచ్ మోత్తి, ఎంపీటీసీ మజ్జి హరి, సూపర్ సర్పంచ్ బొంజు బాబు, మండల కార్యదర్శి లక్ష్మణరావు, వెంకట పంచాయితీ మాజీ సర్పంచ్ కొండలరావు, వైస్ సర్పంచ్ లక్ష్మి పరశురాం, మజ్జి కృష్ణంరాజు మజ్జి రామకృష్ణ, మాజీ సురేష్ కుమార్, విజయ్ కుమార్, మజ్జి భాస్కరరావు, బుజ పంచాయితీ వార్డు మెంబర్లు, మహిళలు, వాలసి పంచాయతీ గ్రామ ప్రజలు, వేంకట పంచాయతీ గ్రామ ప్రజలు, యువతి యువకులు నిరుద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేయండి - దృష్టిని వరంగా ఇవ్వండి

- కిలగాడలో 40వ నేత్రదాన పక్షోత్సవాలు
- నేత్రదాన్నాని, దాని ప్రాముఖ్యతను తెలియజేసేదే నేత్రదాన పక్షోత్సవాలు.
- కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పి శిరీష.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 02.** నేత్రదానం చేసి దృష్టిని వరంగా ఇవ్వాలని కీలగడ పిహెచ్సి వైద్యాధికారిణి పి శిరీష తెలిపారు. మంగళవారం మండలంలో గల కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 40 వ నేత్రదాన పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శిరీష మాట్లాడుతూ.. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నేత్రదానం గురించి అవగాహన పెంచే ముఖ్యమైన కార్యక్రమమని, ఇదీ 1985 లో ప్రారంభమై ప్రతి ఏటా నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నా రన్నారు. దీనిలో భాగంగానే ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు 40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అన్నారు. ఈనేపథ్యంలోనే మంగళవారం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెద్ద ఎత్తున నేత్రదానా అవగాహన ర్యాలీ నిర్వహించామని ఆమె తెలిపారు. మరణం తర్వాత 6 గంటల లోపు కంటిలోని కార్నియాను తీసి మరొకరికి అమర్చుటకును నేత్రదానం అంటారని అన్నారు. భారతదేశంలో సుమారు 1 కోటి 20లక్షల మంది అందత్వంతో బాధపడుతున్నారని, మనదేశంలో ప్రతి ఏటా కార్నియాల్ వ్యాపించిన అందత్వములు నివారించుటకు శాస్త్ర చికిత్సల కొరకు సంవత్సరమునకు లక్ష వరకు కార్నియాల్ అవసరమని తెలిపారు. కళ్ళను దానం చేసి దృష్టిని వరంగా ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కళ్ళను వ్యక్తి వయసుతో సంబంధం లేకుండా మరణం తర్వాత మాత్రమే ఎవరైనా దానం చేయొచ్చు అన్నారు. భారతదేశంలో నేత్రదానం గురించి అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంటి అప్తాల్మిక్ కిషోర్ కుమార్, పిహెచ్సి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సప్లైపై పోలీసుల దాడి - ఇద్దరు అరెస్ట్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని గూడెం కొత్త వీధిలోని ఓ వైన్ షాపు నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వినాయక నిమజ్జనాల నేపథ్యంలో వివిధ గ్రామాలకు మద్యం సరఫరా చేస్తున్నట్లు సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. గాలి రామరాజు, రాడా ప్రసాద్ అనే ఇద్దరు వ్యక్తులు అక్రమ మద్యం తరలిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ వరప్రసాద్ తెలిపారు. వారి వద్ద నుండి సుమారు 900 మద్యం బాటిళ్లు మరియు మద్యం తరలించేందుకు ఉపయోగించిన మారుతి మినీ వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నారు.అక్రమ మద్యం సరఫరాకు పాల్పడిన ముద్దాయిలను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. వినాయక నిమజ్జనాల పేరుతో మద్యం విక్రయాలను నియంత్రించేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు పేర్కొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు విశాఖలో ఉత్సాహంగా





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 02 :** జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని విశాఖలో జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ ఉత్సాహంతో వేడుకలు నిర్వహించారు.

నగర జనసేన అధ్యక్షుడు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, బ్లడ్ క్యాంపులో పాల్గొన్నారు. రక్తదాతలకు అభినందనలు తెలుపుతూఐ ఐ హెచ్ పి ఏర్పాటు చేసిన ఉచిత హోమియో మెడికల్ క్యాంపును సందర్శించారు. ప్రతి వార్డులో సేవా కార్యక్రమాలు, పండుగలా వేడుకలు కొనసాగు తున్నాయని తెలిపారు.

32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరా జు ఆధ్వర్యంలో అల్లిపురం కార్యాల యంలో కేక్ కటింగ్, మహిళలకు చీరల పంపిణీ, వృద్ధులకు పండ్లు, స్వీట్లు, బిస్కెట్లు అందజేశారు. త్వరలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు.

డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర రాజకీ యాల్లో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారని, ఆయన స్ఫూర్తితో యువత రాజకీయ రంగం లోకి వస్తోందని తెలిపారు. అభివృద్ధి కోసం అ హర్నిశలు శ్రమించే పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో మరింత ఉన్నతస్థానానికి ఎదగాలని ఆకాంక్షిం చారు.

ఈ కార్యక్రమాలలో వంశీకృష్ణ, రెహమాన్, కార్పొరేటర్ నాగరాజు, బిజెపి నాయకులు వీర భద్రరావు, సిపిఐ బుజ్జి సహా అనేక మంది నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీకే వీధి మరియు వంచులలో వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 2:** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి యొక్క 16వ వర్ధంతి జీకే వీధి మండల కేంద్రంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో డాక్టర్.వైఎస్ రాజశేఖర్ రెడ్డి యొక్క సేవలను,ప్రజల పట్ల ఆయన చూపిన తపనను, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ పలువురు నాయకులు భావోద్వేగంగా మాట్లాడారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, పీజీ రీయింబర్స్‌మెంట్, 108, 104 సేవలు, పోడు భూముల పట్టాలు, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక ప్రజోపయోగి పథకాలను ప్రవేశపెట్టి లక్షలాది పేద కుటుంబాలకు మేలు చేశారు.వైఎస్ యొక్క ఆశయాల సాధనకు, ఆయన్ను ఆదర్శంగా తీసుకొని పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా పలువురు నాయకులు వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019లో ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టిన తరువాత 'నవరత్నాలు' పథకాలతో పాటు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయం గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలన్నదే కార్యకర్తల ఆకాంక్షగా పేర్కొన్నారు.వర్ధంతి కార్యక్రమం అనంతరం స్థానిక ప్రభుత్వ దవాఖానకు వెళ్లి రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జీకే వీధి వైస్ ఎంపీపీ లోత దేముడు, జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, లక్కవరపేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, ఎంపీటీసీలు సత్యనారాయణ, కొర్ర రాజులమ్మ, కిల్లో ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.అలాగే పార్టీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ దావుద్ సభ్యులు, శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, సర్పంచులు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.బొబ్బిలి లక్ష్మణ్, ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ కార్యదర్శి,నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కంకిపాటి రామారావు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు లమ్మసింగి రమేష్,జీకే వీధి మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్,యూత్ అధ్యక్షులు కొర్ర బాబి,జీకే వీధి మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల కార్యదర్శి మువ్వల చిన్నబ్బాయి, జోబా స్వామి నాధం, వంతల సుబ్బారావు, జీకే వీధి సూపర్ సర్పంచ్ కృపా, జీకే వీధి సూపర్ ఎంపీపీ బోయిన వెంకట్, రింతాడా సూపర్ ఎంపీటీసీ కిల్లో కృష్ణ, జీకే వీధి సూపర్ ఎంపీటీసీ కొర్ర చిన్నారావు ,పెదవలస పార్టీ అధ్యక్షులు కంకిపాటి శ్రీ రాములు, లక్కవరపేట అధ్యక్షులు బురిడీ గంగాధర్,సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణ, సోబోయ్ రామూర్తి, మావూరి రామారావు, దేశెట్టి రాంబాబు,కొర్ర పవన్, కొర్ర నూకరాజు, కొర్ర సీమన్నా, గెమ్మెల మార్క్, పాస్టర్ సాల్మన్ రాజ్,పాస్టర్ కొర్ర జాషువా, దూరు చంటి, గెమ్మెల చిలకమ్మా అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మరియు వంచులలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ, వైసిపి పంచాయతీ అధ్యక్షులు అరడా సత్తిబాబు, మండల కార్యదర్శి పోత్తూరు గంగరాజు, పాంగిశెట్టి బాబు, వనపల రాజేష్, లొంజా గణపతి,రీమల శేఖర్, బూడిద జానకిరావు,బాలు,జోగిరాజు, లక్ష్మణ్ రావు, రాజేష్, కొర్ర రఘు నాద్, వంతల చిలకమ్మా తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 2:** విశాఖ నగర జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జనసేన పార్టీ నగర అధ్యక్షుడు విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 308 వ వార్డు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు గోస్ హాస్పిటలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పనులు పంపిణీ చేశారు 39 వార్డు కార్పొరేటర్ సాధిక్ ఆధ్వర్యంలో శ్రీమంతం శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు కొత్త రోడ్డు వద్ద బండ్లు పంపిణీ కేక్ కటింగ్ జనతా బజారు వద్దకే కట్ చేశారు సీతంపేట కార్యాలయంలో శిబిరం 38వ వార్డులో జీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని,. పవన్ కళ్యాణ్ పోరాట స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపడానికి కృషి చేస్తామని తెలిపారు కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ టీవీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రెట్లు పంపిణీ చేశారు.రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ ఒక్కసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ని చూడాలని ఆకాంక్షతో ప్రజలు ఉన్నారని అన్నారు.

జనసేన 32 వ కార్పొరేటర్ డాక్టర్ కందుల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం వేడుకలు ఘనంగా అల్లిపురంలో ఆయన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు మహిళలకు చీరలు పంపిణీ అనంతరం లయోలా ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులకు పండ్లు స్వీట్స్ బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడంలో జనసేన పార్టీ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన కార్యక్రమంలో శాలివాహన బాబులు శ్రీను ఆదిబాబు అప్పారావు బిజెపి నాయకులు వీరభద్రరావు నాగేంద్ర రమేష్ అశోక్ కృష్ణ సిపిఐ బుజ్జి కేదార్నాథ్ బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.






# దొరజమ్మ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు.

**గుమ్మలక్ష్మీపురం సెప్టెంబర్ 02, పెన్ పవర్.** మన్యం జిల్లా వైద్యాధికారి మరియు మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకు,దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురం మండలం దొరజమ్మ గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో సంబంధిత వైద్య సిబ్బందితో మంగళవారం నాడు విద్యార్థులకు రక్త పరీక్షలు చేయటం జరిగింది.

ఈ మేరకు ప్రతి విద్యార్థికి రక్త పరీక్షలు చేసి ప్రతి గదికి ఇండోర్ స్ప్రే స్ప్రింగ్ చేయడం, రోగులకు మందులు ఇచ్చి వైద్య సేవలు అందించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గూర్చి అవగాహన కనిపించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మలేరియా టెక్నికల్ సూపర్వైజర్,పి శేఖర్. ఏ.ఎన్.ఎం.లలిత. అసిస్టెంట్లు,రాజేష్,రమేష్,గోవింద్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది,ఆశ వర్కర్ పాల్గొన్నారు.



# అత్యంత ప్రాధాన్యతైన పథకాలు ప్రవేశపెట్టడంలో సీఎం చంద్రబాబుకే సొంతం

- నేను జడ్పిటిసిగా ఎన్నికైన నాడే ఆయన విజనరీ చూసాను
- మీడియా సమావేశంలో మాట్లాడిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన స్టార్ట్ చేసి, 30 సంవత్సరాలయిందని, దేశంలోనే అత్యంత ప్రాధాన్యతైన పథకాలు ప్రవేశపెట్టడంలో సీఎం చంద్రబాబుకే సొంతం ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు గోపాలపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా అదృష్టం, ఆయన పాలనలో నేను జడ్పిటిసిగా ఎన్నికైన నాడు ఆయన విజనరీ చూసానని, నేను 4 పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసి ప్రభుత్వ పథకాలు నియోజకవర్గ ప్రజలకు అందించడంలో భాగస్వామి అయ్యానన్నారు. మొట్టమొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉండే కాలంలోనే ప్రజల్ని భాగస్వామ్యం చేసేనటువంటి అనేక కార్యక్రమాలతో ముందుకు వెళ్లారని తెలిపారు. కులవృత్తులు చేసుకునే వారికి ఆదరణ పథకం, ఆదరణ పనిముట్లు ఇప్పటికీ కూడా బీసీల్లో ఒక చెరగని ముద్ర పడిందని, మహిళలకి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేయడం, దీపం పథకం తీసుకొచ్చి గ్యాస్ సిలిండర్లు అలవాటు చేసినటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడేనని, బీసీ మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, మహిళా భద్రతకి ప్రత్యేక కార్యక్రమాలు ఇవ్వడం ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థల్లో విద్యుత్ రంగంలో డిస్ట్రిబ్యూషన్, టెలిగ్రామ్ రంగంలో కూడా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడంలో దేశంలోనే హైదరాబాద్ వంటి నగరంలో హైటెక్ సిటీని ఏర్పాటు చేశారని అన్నారు. అనేక బ్రాండింగ్స్ నేషనల్ హైవేస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడం, ప్రధానమైన ఏ అంశాలు ఉంటే వాటిపైన ప్రత్యేక శ్రద్ధ వహించి, నిర్ణయాలు తీసుకుని అభివృద్ధి పరిచేవారని అన్నారు. ఉద్యోగ రంగాల్లో అనేక అనేకమంది ఉన్నారంటే, ఆరోజు ఆయన ముందుచూపుతో తీసుకున్నటువంటి నిర్ణయాలని, ఈరోజు ఎక్కువ మంది గ్రాడ్యుయేషన్ వాళ్ళందరకి ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. అంతేకాకుండా ప్రతి జిల్లా మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశారని, విజన్ 2020 పేరిట రాష్ట్ర ముఖచిత్రం మార్చినటువంటి ఘనత చంద్రబాబునాయుడు%నెవ% దక్కుతుందన్నారు. మహిళలు కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ లో భాగంగా స్త్రీ శక్తి పథకాలు తీసుకొచ్చారని, కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పథకాలను తీసుకొచ్చారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ 89వ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, టీడీపీ నాయకులు మూర్తియాదవ్, నారిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, శరగడం అరుణ్ కుమార్ తదితరులు పాల్గున్నారు.

# ఘనంగా మహానేత వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

- వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి.
- ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్02.** ఆంధ్ర రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాల్గొన్నారు. వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని నాలుగు రోడ్ల కూడలిలో గల వైయస్సార్ విగ్రహానికి వైసీపీ శ్రేణులతో కలసి పూలమాలలువేసి ఘన నివాళు లర్పించారు. వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతూ.. ముందుగా జోహార్ వైయస్సార్, అమర్ రహే వైయస్సార్ అంటూ నినాదాలు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరపురాని నేతగా, ఆరోగ్య ప్రదాతగా రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు అన్నారు. పాదయాత్ర చేసి పేద ప్రజల కష్టాలను తెలుసుకొని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడని ఆమె కొనియాడారు. పేద ప్రజల కష్టాలు తెలుసుకుని ఆరోగ్యశ్రీ,108,104, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ గృహాలు వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల రాష్ట్ర ప్రజలకు మరపురాని మహానేతగా మిగిలారని, ఆయన పేద ప్రజల ఆరాధ్య దైవమన్నారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వెళ్లి వైద్య సేవలు పొందుతున్న రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సిర్గం భాగ్యవతి, అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, సర్పంచులు రమేష్, బాబురావు, నీలకంఠం, గంగాధరం. ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, కమల, నబ్బో, గణపతి, నాయకులు కే గాసిరాం, జెవివిఎన్ మూర్తి, కొండలరావు, సన్యాసిరావు, తిరుపతిరావు, దాసు ఏం రాంప్రసాద్, జగన్నాథం, దేవాలతో పాటు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** స్థానిక గోపాలపట్నం రెవిన్యూకు సంబంధించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా గణబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా విశాఖపట్నంలో సుమారు 16 వేల పట్టాలు, 296 జీవో కింద పేద ప్రజలు ఎవరైతే ప్రభుత్వంలో ఇల్లు కట్టుకుని నివసిస్తున్నారో..వాళ్ళకి రెండేళ్ల తర్వాత పూర్తిగా సంక్రమించే విధంగా రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా పట్టాలి ఇవ్వడం జరిగిందన్నారు. స్పెషల్ జీవో నెం.30 పేరిట తీసుకుని వచ్చి, ఒక కన్వీన్స్ తో కూడుకున్నటువంటి పట్టాన్ని ఎమ్మార్వో ప్రభుత్వం తరపున లబ్ధిదారుడు ఆస్తి, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సంక్రమించే విధంగా నిర్ణయం తీసుకోవడం, కేవలం 500 రూపాయలకే యూజర్ చార్జెస్ 10 రూపాయలు, స్టాంప్ పేపర్ కి ఖర్చయ్యే విధంగా ఈ కార్యక్రమాన్ని ఈరోజు విశాఖ, గోపాలపట్నం పరిధిలో లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మార్వో కార్యాలయం పరిధిలో ఇందిరానగర్ గ్రామానికి సంబంధించిన 15 మంది లబ్ధిదారులకి అందజేయడం జరిగింది.గోపాలపట్నం ఎమ్మార్వో కార్యాలయం పరిధిలో ఇంకా నాలుగువేలపైన అర్హులు కలిగినటువంటి పట్టాలు పొందారని, గతంలో ఉన్నటువంటి వారిని వెరిఫికేషన్, ఎంక్వయిరీ కూడా పూర్తి చేయడం జరిగిందని, వారికి ప్రతిరోజు కూడా ఈ రిజిస్ట్రేషన్ అనేటువంటి ప్రాసెస్ జరుగుతుందని, పత్రాలని, డాక్యుమెంట్స్ ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం ఎమ్మార్వో రమేష్, డీ.ఐ.జీ సబ్ రిజిస్టార్స్ బాలకృష్ణ, సబ్ రిజిస్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు







**పెందుర్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** జీవీఎంసీ, 88వ వార్డు, పెందుర్తి, నరవ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఎస్సీ, బీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అభివృద్ధి కొరకు ( కిచెన్ గార్డెన్ ) రూ.10 వేలు 88వ వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు చేశారు. అనంతరం విద్యార్థుల చేత కేక్ కట్ చేసి, సంస్కృతంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో స్కూల్ అభివృద్ధిలో భాగంగా ఆనాడు మేము అడిగిన వాటిని గుర్తుంచుకొని ఈరోజు మా స్కూలుకు సహకరించిన శ్రీకాంత్ కి ప్రధానోపాధ్యాయురాలు సుజాత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి విశాఖపట్నం ఉప అధ్యక్షులు గవర సత్తిబాబు, టిడిపి వార్డు అధ్యక్షులు గంతకోరు శివకుమార్, జనసేన నాయకులు, సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన బెహారా







**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బెహారా భాస్కరరావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బెహారా హాస్పిటల్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెహారా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బెహారా విజయ రవితేజ, గునిశెట్టి శ్రీనివాసరావు, కంపర కోటేశ్వరరావు, ఇ.వి.రమణ, బెహారా సత్యనారాయణ, గొడ్డు నాగరాజు, బలిరెడ్డి శ్రీను, ధవళ మోహన్, అట్టా శంకర్, కంపర కనకరాజు, రమణ, గంగరాజు, ఉప్పిలి కనకరాజు, శంకర్రావు, షేక్ వల్లి,బలిజి అప్పలనాయుడు, గొంతిన నాగరాజు, గులిమి వెంకటరావు, నరేష్, త్రినాథరావు, పెదపూడి రాజు, కొడమంచిలి రాజు, నరవ నాగేశ్వరరావు, కోటి, జొన్నాడ శ్రీను, కందికొండ శ్రీను, రాజు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోను మర్యాదపూర్వక కలిసిన వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఇమ్మానుయేలును స్థానిక వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, టిడిపి నాయకులు శరభన్నపడాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి,దుశాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.



# ప్రభుత్వమిస్తున్న ఉచిత విద్యుత్తుపై హర్షం వ్యక్తం చేసిన నాయి బ్రాహ్మణులు








మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్లకు పాలాభిషేకం

**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** కూటమి ప్రభుత్వమిస్తున్న ఉచిత విద్యుత్తుపై హర్షం వ్యక్తం చేస్తూ.. గోపాలపట్నం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిథులగా ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పిజివిఆర్ నాయుడు (గణబాబు), రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయస్వామి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి కొండయ్య యాదవ్ ఇతర మారిటన్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పశ్చిమ నియోజకవర్గం, కార్యాలయంలో పాలాభిషేకం చేయడం జరిగినది. మంత్రి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కోసం కట్టుబడి ఉందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కాక ఎండోమెంట్ దేవాలయాల్లో నాయి బ్రాహ్మణులను పాలకమండలిలో చేరుస్తున్నామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ నిరుపేద నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ విద్యుత్ దేవస్థానం పాలకవర్గంలో స్థానం కల్పించుటకు నిర్ణయం తీసుకున్నామన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి ఇంట ప్రభుత్వం చేసే, మంచి పనులపై ప్రతి ఇంటా తెలియజేయవలసిన బాధ్యత ఉందని అన్నారు. మారేటెన్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ లబ్ధి పొందుతున్న నాయి బ్రాహ్మణులు రాష్ట్రం అంతా పండగ వాతావరణం చేస్తున్నారని, భవిష్యత్తులో నాయి బ్రాహ్మణులకు మంచి పనులు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాడి రత్నాకర్, యువ నాయకులు మౌర్య బాబు, 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు విశాఖ జిల్లా అధ్యక్షులు నరవ పైడిరాజు, రాష్ట్ర పార్టీ నాయకులు మూర్తి యాదవ్, గోపాలపట్నం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెదపూడి త్రినాథ్, కొడమంచిలి రాజు, జొన్నాడ శ్రీను పెదపూడి రాజు కందికొండ శ్రీను, నరవ నాగేశ్వరరావు, నరవ కృష్ణ, రవి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** వైఎస్ఆర్సీపీ సీనియర్ కార్యకర్త, వెన్నెల ప్రసాద్ ను మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ పరామర్శించారు. సబ్బవరం మండలం, అమృతపురం గ్రామంలో సీనియర్ కార్యకర్త వెన్నెల ప్రసాద్ గత కొన్నాళ్లగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, తెలుసుకొని మంగళవారం వాళ్ళ ఇంటికి వెళ్లారు. పరామర్శించిన వారిలో బైలపుడి రామారావు, సురేష్ రాజ్, సన్యాసయ్య, శ్రీనివాసరావు, కాసు కుమార్, శ్రీరాములు నాయుడు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.?

## నూతన ఎంపీడీవో ఇమ్మానియేల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలంలో ఇటీవల నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఇమ్మానియేల్ కు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందించి,దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానించారు.మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఇమాన్యుయేల్ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి. గిరిబాబు , మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రూష శ్రీమో లను బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో గూడెం కొత్తవీధి బీజేపీ మండల అధ్యక్షులు కాకూరు శేఖర్, గూడెం కొత్తవీధి ఎంపీటీసీ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రీమల రాజేశ్వరి, మాజీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోండ్ల చిరంజీవి, రీమల పాల్, బీజేపీ యువ మోర్చా జిల్లా కార్యదర్శి ముట్టడం లక్ష్మణ్, లకే రాము, మండల కోశాధికారి లకే ప్రసాద్, మండల వైస్ ప్రెసిడెంట్ కరణం రామచంద్ర, కొండబాబు, పాంగి శోభ రాణి, పీ. పుణ్యావతి, బూడిద ధారలమ్మ, రాజు, బూడిద పెద్దబ్బాయి తదితర బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.ది

# నృసింహస్వామివారి నిత్య అన్నప్రసాద నిధికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** శ్రీ వరలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో విజయనగరం జిల్లా, భోగపురం మండలం, ముడసాలపేట గ్రామానికి చెందిన చెల్లిబోయిన నరసింగరావు దంపతులు భక్తి, శ్రద్ధలతో శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాద నిధికి ఒక లక్ష రూపాయలు విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి చేతుల మీదుగా నిత్య అన్న ప్రసాదం బాగుండును అందజేశారు. తద్వారా నరసింగరావు దంపతులు స్వామివారి నిత్య అన్న ప్రసాదం పథకంలో శాశ్వత భాగస్వాములు అయ్యారు. దాతకు స్వామివారి దర్శనం, అనంతరము ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

భక్తులకు అన్నప్రసాదాలు నిరంతరం అందించే కార్యక్రమానికి ఈ విరాళం ఎంతో దోహదం కానున్నది.

భక్తుల సహకారంతో సాగుతున్న ఈ నిత్య అన్నదాన సేవలో ప్రతి ఒక్కరి పాత్ర అపారమైనదని, భక్తులు ఇలాగే ముందుకు వచ్చి దాతృత్వాన్ని ప్రదర్శించాలని ఆలయ అధికారులు ఆకాంక్షించారు. స్వామివారి నిత్య అన్నదానానికి ఇలాగే విరాళాలు అందించి సేవలో భాగస్వాములు కావాలని అందరు భక్తులను ఆలయ అధికారులు కోరుతున్నారు.

# ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఎంపీడీవో కార్యాలయంలో కార్యనిర్వహక అధికారిగా(ఎఓ) విధులు నిర్వహిస్తున్న ఇమ్మానుయేలును జిల్లా యంత్రాంగం మండల ఎంపీడీవో గా బాధ్యతలు అప్పగించడంతో ఇమ్మానియేల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. అందులో భాగంగా గూడెం కొత్త వీధి పాత్రికేయులు మాదిరి చంటిబాబు (పెన్ పవర్), సాగిన లక్ష్మణరావు( ఆంధ్రప్రభ), గబులంగి హనుమంతరావు( విశాలాంధ్ర),గెమ్మెల చిన్నారావు( ప్రజాశక్తి) ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలాభివృద్ధికి పాత్రికేయుల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు.

# సింహాచలం పుణ్యక్షేత్రంలో వైభవంగా పవిత్రోత్సవాలు

పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న వేంద్ర త్రినాధరావు దంపతులు







**సింహాచలం, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు పర్యవేక్షణలో దేవస్థానం సంప్రదాయాలకు అనుగుణంగా ఈ ఉత్సవాలను నిర్వహించారు. మంగళవారం ఆలయంలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా, వేద మంత్రాల నడుమ, నాదస్వరాల ఘోషతో పవిత్ర ప్రతిష్ట, ఆవాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ యాగకార్యక్రమాలను ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి.రాజగోపాల్, ప్రధాన అర్చకులు శ్రీనివాస ఆచార్యులు, అర్చకులు, మరియు వేద పండితులు సంయుక్తంగా నిర్వహించారు. ?ఈ వేడుకలకు భక్తులు హాజరయ్యారు. ఆలయ ప్రాంగణం శ్రీ స్వామివారి నినాదాలతో ప్రతిధ్వనించింది. దేవస్థాన ఈవో త్రినాధరావు దంపతులు కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి కృపను పొందారు. ఈ ఉత్సవాలు రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతాయి. భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందాలని, ఆలయ అధికారులు కోరారు.

?పవిత్రోత్సవాల లక్ష్యం, ఆలయంలో జరిగే నిత్యపూజలు మరియు ఉత్సవాలలో తెలియకుండా జరిగిన దోషాలను పరిహరించడం, తద్వారా దేవస్థానం యొక్క పవిత్రతను పునరుద్ధరించడం. ఉత్సవాలు ఆలయ సంస్కృతి మరియు సంప్రదాయాలను మరింతగా ప్రతిబింబిస్తాయి. వైదిక కార్యక్రమాలు దేవస్థానానికి, భక్తులకు శుభం చేకూరుస్తాయని ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి పి రాజగోపాల్ తెలిపారు.

# వైయస్సార్ విగ్రహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** స్థానిక పెందుర్తి నియోజకవర్గం, పరవాడ, సబ్బవరం మండలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవములో పాల్గొన్న బెహర భాస్కరరావు

**గోపాలపట్నం, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** జీవీఎంసీ, 89వ వార్డు, మహాత్మా, ఆదర్శనగర్లో శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవములలో భాగంగా జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.అజయ్, డాక్యుమెంట్ రైటర్ బుజ్జి, యానపు వెంకట్రావు, బి.చిన్నారావు, కే.సాయి వెంకటేష్, ఎం.వినేష్, వెంకట్, ఎం.ప్రభు, పి.సాయి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.



# డా. వై.ఎస్.ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, సెప్టెంబర్ 02 :**దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా 25వ వార్డు సీనియర్ నాయకుడు బోగవల్లి గోవింద్ సీతంపేట జంక్షన్‌లో భవన నిర్మాణ కార్మికులకు అల్పాహారం, చీరలు పంపిణీ చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు రాజశేఖరరెడ్డి చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం కార్మికులకు స్వయంగా అల్పాహారం వడ్డించి చీరలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె. అనిల్ కుమార్ రాజు, మాజీ కార్పొరేటర్ మువ్వల పోలారావు, అంబటి శైలేష్, మువ్వల సంతోష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 4వ తేదీన ఆశవర్కర్ల యూనియన్ మహాసభలకు జయప్రదం చేయండి

- ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.
- మండల సిఐటియు కార్యదర్శి కొర్ర శంకర్రావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబరు 02.**
మండలంలో గల లబ్బూరు, కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లతోసమావేశం ఏర్పాటు చేసి ఈనెల 4వతేదీన పాడేరులో ఎపి ఆశవర్కర్ల యూనియన్ ( సిఐటియు అనుబంధం) జిల్లా మహాసభలకు పాల్గొని జయప్రదం చేయాలని మండల సిఐటియు కార్యదర్శి కొర్ర శంకర్రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్ రావు మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తలు ఐక్య పోరాటం చేసి కొన్ని సమస్యలు పరిష్కారం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ మధ్యకాలంలో తమ పోరాటాలు ఫలితంగానే రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 1లక్ష 50 వేల రూపాయలు, ఉద్యోగ విరమణ వయోపరిమితి 62 సంవత్సరములు,180 రోజులు ప్రసూతి సెలవులు తదితర సమస్యలు సాధించుకున్నారని అన్నారు. ఇంకా ఆశ వర్కర్ల చాలా సమస్యలు పరిష్కారం కావలసి ఉందన్నారు. సమస్య పరిష్కరించు కోవాలంటే ఐక్యపోరాటాలు చేయాల్సి ఉంటుందని, ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం ఆశ వర్కర్లు మాట్లాడుతూ.. గర్భిణీలను గ్రామాల నుండి పీహెచ్సికి తీసుకు వచ్చేటప్పుడు, ఏరియా హాస్పిటల్ కి తీసుకు వచ్చేటప్పుడు ఆశా వర్కర్లకు ప్రభుత్వము టిఏ, డిఏలు ఇవ్వాలని కోరారు. ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి తిరిగి పేషెంట్లకు వైద్య సేవలు అందించే క్రమంలో మరల హెల్త్ వెల్నెస్ సెంటర్స్ (హెచ్ డబ్ల్యుసి) కు వచ్చి పనిచేయడం వల్ల అధిక పని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధ్యతలు హెచ్. డబ్ల్యుసికి ఎవరినైతే కేటాయించారో వారు మాత్రమే ఆ పని చేయాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వము తమ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పిఎఫ్,ఇఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యము కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశ కార్యకర్తల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే శాంతమ్మ, వి రాధ, కిలగాడ పిహెచ్సి ఆశ కార్యకర్తల అధ్యక్ష పి సత్యవతి, ఎస్ సరస్వతి, సీఐటీయూ నాయకులు, గిరిజన సంఘం నాయకులు కె త్రినాథ్, ఎం నర్సింగిపడాల్, లైకోన్ ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలు




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, సెప్టెంబర్ 02 :**జిల్లాలో ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం నమోదైన గంజాయి కేసులపై దర్యాప్తును వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అధికా రులను ఆదేశించారు. సెప్టెంబర్ 2న జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా వివిధ పోలీసు స్టేషన్లలో పెండింగులో ఉన్న కేసులను సమీక్షించిన ఆయన పెండింగులో ఉన్న అరెస్టులను వెంటనే పూర్తి చేయాలని పరారీలో ఉన్న నిందితులను గుర్తించేందుకు సాంకేతికత వినియోగించి, ఇతర రాష్ట్రాలకు బృందాలను పంపాలని తరచూ నేరాల్లో పాల్గొనే వారిపై హిస్టరీ షీట్లు ప్రారంభిం చాలని,గంజాయి వ్యాపారం ద్వారా సంపాదిం చిన అక్రమ ఆస్తులను గుర్తించి అటాచ్ చేయా లని,అర్హులైన నిందితులపై పీడీ యాక్ట్ అమలు చేయాలని,నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని,రాబోయే లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు డిస్పోజ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమీక్షలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డీఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, జి.భవ్యరెడ్డి, ఎస్.రాఘవులు, పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# చింతపల్లి లో మహానేత వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

- వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్02.** ఉమ్మడిఆంధ్ర రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని చింతపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గణబాబు, జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతిని పాత బస్టాండు లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి వైసీపీ శ్రేణులతో కలసి పూలమాలలువేసి ఘన నివాళు లర్పించారు. వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య మాట్లాడుతూ.. ముందుగా జోహార్ వైయస్సార్, అమర్ రహే వైయస్సార్ అంటూ నినాదాలు తో వైయస్ రాజశేఖర్ రెడ్డి మరపురాని నేతగా, ఆరోగ్య ప్రదాతగా రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడు అన్నారు. పాదయాత్ర చేసి పేద ప్రజల కష్టాలను తెలుసుకొని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడని కొనియాడారు. పేద ప్రజల కష్టాలు తెలుసుకుని ఆరోగ్యశ్రీ,108,104, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ గృహాలు వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల రాష్ట్ర ప్రజలకు మరపురాని మహానేతగా మిగిలారని, ఆయన పేద ప్రజల ఆరాధ్య దైవమన్నారు. అనంతరం ప్రాంతీయఆరోగ్య కేంద్రంలో వెళ్లి వైద్య సేవలు పొందుతున్న రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, చింతపల్లి ఎంపీటీసీలు,, కో ఆప్షన్ నాజ రవల్లి వైస్ ఎంపీపీ వెంగళరావు, మాజీ మండల అధ్యక్షులు మోరు రవి, మాజీ మార్కెట్ చైర్మన్ హలియా రాణి, సర్పంచులు సమ్మిడి గోపాల్, లక్ష్మయ్య, లోతా పండయ్య మాజీ వాలంటీర్ల అధ్యక్షులు పరమేశు, పార్టీ నాయకులు గంగన్న పడాల్, కృష్ణారావు,, సుంద్రు చిన్నబ్బాయి, మండలం నుంచి విచ్చేసిన వైస్ సర్పంచులు చింతపల్లి పంచాయతీ వార్డు నెంబర్లు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

# అల్లూరియూత్ కమిటీఆధ్వర్యంలో 2వేల మందికి అన్నసంతర్పణ



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబరు 02.**వినాయక చవితి సందర్భంగా అల్లూరి యూత్ ఆధ్వర్యంలో సుమారు 2వేల మందికి అన్న సంతర్పణ చేశారు. మండల కేంద్రంలో గల నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక నవరాత్రులు పురస్కరించుకొని అల్లూరి యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అన్న సమరాధన కార్యక్రమంలో వివిధ పంచాయతీలా, గ్రామాల నుండి అన్న సంతార్పణ కార్యక్రమంలో విశేషంగా భక్తులు తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అన్న సంతర్పణ కార్యక్రమానికి ఉమ్మడి విశాఖ జిల్లా చైర్పర్సన్ సుభద్ర, మూర్తి దంపతులు, వైసిపి పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యూత్ కమిటీ సభ్యులు జి ఉదయ్ కుమార్, ఎస్ గణపతి, రాజు, మురళి, కిరణ్, ఆచారి, సురేష్, రవి, శ్రీను, శ్యామ్, కృష్ణ, సత్తిబాబు, వీర్రాజు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విజయనగరం ఎస్పీ చేత హెూంగార్డులకు ఆత్మీయ వీడ్కోలు



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, సెప్టెంబర్ 02:**సుదీర్ఘకాలం సేవలందించిన హెూంగార్డులు కె.సూ ర్యనారాయణ (41సం.) మరియు ఎం.వెంకట రామకృష్ణారావు (32సం.)లకు ఉద్యోగ విరమ ణ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలికా రు. వారి క్రమశిక్షణా సేవలు పోలీసు శాఖకు ఆదర్శమని ఎస్పీ ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దివిలి కిట్స్ లో ఉపకార వేతనాలపై అవగాహనా సదస్సు



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్, 2 :** మండల పరిధిలోని దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉపకార వేతనాలపై మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించినట్లు రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ బర్రే నాగేశ్వరరావు తెలిపారు. ఈ సదస్సులో రిలయన్స్ ఫౌండేషన్ అందిస్తున్న ఉపకార వేతనాలపై ప్రాజెక్ట్ మేనేజర్ నాగేశ్వరరావు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న ఉపకార వేతనాల నిమిత్తం విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా వ్రాత పరీక్ష నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతీ సంవత్సరం రూ. 50 వేలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందజేయడం జరుగుతుందని అన్నారు. వ్రాత పరీక్షకు హాజరు కాబోయే అభ్యర్థులు ఇంటర్మీడియట్ లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై, వారి కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.50 లక్షల నుంచి రూ. 15 లక్షల మధ్య ఉండాలన్నారు. మరింత సమాచారం కోసం రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్ షిప్ వెబ్ సైట్ లేదా రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800 ను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం సపోర్టర్ యు. రమేష్ బాబు, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్వమిత్ర సర్వే



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 2 :** స్వమిత్ర సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పెద్దాపురం డివిజనల్ అభివృద్ధి అధికారిణి ఎం. శ్యామల, ఎంపీడీఓ డి. శ్రీలలిత అన్నారు.

మండల పరిధిలోని చంద్రమాంపల్లి, తాటిపర్తి గ్రామాల్లో స్వమిత్వ సర్వేలో భాగంగా నిర్వహిస్తున్న పిపిఎన్ లకు క్యుజిఐఎస్ మాడ్యుల్ ప్రక్రియను వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ స్వమిత్ర సర్వేను తప్పులు లేకుండా ప్రతీ ఇంటింటికి వెళ్లి నిర్వహించాలని అన్నారు. స్వమిత్ర సర్వేను సకాలంలో పూర్తి చేసేందుకు సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు పవన్ కళ్యాణ్-సువర్ణ రాజు




**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 2 :** దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు కొనియాడారు. గోపాలపురం జనసేన మండల శాఖ అధ్వర్యంలో మంగళవారం ఉపముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాయకులు కరాటం సాయి,దొడ్డిగర్ల సువర్ణ రాజు లు కేక్ కట్ చేశారు. అనంతరం ఏఎంసీ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తిరుగులేని నాయకుడు అన్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ధైర్యంగా నిలబడిన ధీరుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో పార్టీ దినదినం అభివృద్ధి చెందాలన్నారు. ముఖ్యంగా జనసేన నాయకులు,కార్యకర్తలు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమస్యలను మనోధర్యంతో ఎదుర్కొంటూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా వివిధ పదవులను పొందిన ప్రజాప్రతినిధులను పార్టీ పదవులు ఉన్న నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసేన నాయకులు,వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గంలోని దేవరపల్లి,నల్లజర్ల ల,ద్వారకాతిరుమల మండలాల్లో సైతం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు గొల్లగూడెంలో ఉన్న భారతి వికలాంగుల ఆశ్రమంలోని వృద్ధులకు వికలాంగులకు అన్నదానం చేయడం జరిగింది.

# సమనసలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**అమలాపురం రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్ 02:** అమలాపురం రూరల్ మండలం సమనస లో రైతు సేవా కేంద్రం వద్ద "పొలం పిలుస్తుంది" కార్యక్రమం సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి అమలాపురం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కెనెడి మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకంకొరకు, రాబోవు రోజుల్లో డ్రోన్ వ్యవసాయ రంగం లో ఎంతలా ఉపయోగపడుతుందో అనేది అలాగే నానోయూరియా, నానో డిఎపి వాడకాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె ప్రవీణ్ , డిస్ట్రిక్ట్ రిసోర్స్ సెంటర్ నుంచి మనోహర్ కూడా రైతులకు వరి పంట యాజమాన్య పద్ధతులను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సభ్యులు శ్రీ యెరుబండి వెంకటేశ్వరరావు , మాజీ సర్పంచ్ నడింపల్లి ఉదయబాబు , ఉప సర్పంచ్ మామిళ్లపల్లి దొరబాబు . ఎంపీటీసీ సభ్యులు వుడుము రామకృష్ణ పంచాయితీ పాలకవర్గ సభ్యులు భూపతిరాజు చంటిరాజు, గ్రామ టి.డి.పి.అధ్యక్షులు శ్రీ కరెళ్ళ సూర్య భాస్కరరావు , గ్రామ నాయకులు మామిళ్లపల్లి సుబ్బరాజు, కోడూరి రామ్మూర్తి .గ్రామ వ్యవసాయ సహాయకులు బి ప్రశాంత్,యెన్ సురేంద్ర,వెటర్నరీ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు మరియు రైతులు పాల్గొన్నారు..

# ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ వైయస్సార్-మాజీ మంత్రి వనిత



**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 2** :ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ మంత్రి తానేటి వనిత కొనియాడారు.వైయస్సార్ వర్ధంతి వేడుకలు నియోజకవర్గంలోని గోపాలపురం,దేవరపల్లి,నల్లజర్ల,ద్వారకాతిరుమల మండలాల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.గోపాలపురం చెక్ పోస్ట్ సెంటర్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి మాజీ మంత్రి వనిత,పార్టీ ముఖ్య నేతలు పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామ్మూర్తి అధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వనిత,ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ,అతిరాస సంఘం అధ్యక్షులు ఇల్ల భాస్కరరావు లు మాట్లాడారు.రాజశేఖర్ రెడ్డి హయాంలో రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి అభ్యున్నతికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వాటిని దిగ్విజయంగా అమలు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు.అటువంటి వ్యక్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అనంతరం రాష్ట్ర రహదారిలో ఉన్న మరో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసం రామ్మోహన్ రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు వల్లభనేని సత్యనారాయణ,మాజీ ఐఎఫ్ఎస్ అధికారి పీతల ప్రసాద్ బాబు,ఇంజమూరి సుబ్బారావు,ముల్లంగి శ్రీనివాసరెడ్డి,సాలి వేణు,సాధనాల ఆనందరావు,జుజ్జవరపు అన్నవరం,సలీం తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరుకు వరద విపత్తు నివారణకు శాశ్వత చర్యలు -ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు సెప్టెంబర్ 2 పెన్ పవర్:** ఏలూరు నగరానికి వరద విపత్తు సమస్య పదేపదే ఉత్పన్నం కాకుండా శాశ్వత చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. నాగిరెడ్డిగూడెం వద్ద తమ్మిలేరు రిజర్వాయర్ కు వరద నీరు పోటెత్తడంతో గేట్లు ఎత్తి దిగువకు వరద నీటిని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో తమ్మిలేరులో నీటి ప్రవాహం ఉధృతి పెరిగింది. మంగళవారం శనివారపు పేట కాజ్ వే వద్ద వరద ప్రవాహాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి పరిశీలించారు.నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చేపట్టిన చర్యలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తమ్మిలేరు ద్వారా 7 వేల క్యూసెక్కుల నీరు ఏలూరు మీదుగా కొల్లేరులో కలుస్తుందన్నారు.నీటి ప్రవాహానికి ఎక్కడా గుర్రపు డెక్క తూడు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. శనివారపు పేట కాజ్ వే స్థానంలో ఈ ఏడాది బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రజల కలల వారిది నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు.

## బంధపురంలో ఘనంగా గణపతి ఊరేగింపు



**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 2** :వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా బంధపురంలో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయకుడి ఉత్సవ విగ్రహాన్ని మంగళవారం ఘనంగా ఊరేగించారు.ఉత్సవాలలో భాగంగా ప్రతినిత్యం గణనాధునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు.వేదమంత్రాల నడుమ స్వామివారికి ఉదయం సాయంత్రం సమయాలలో నైవేద్యాలు సమర్పించారు.అనంతరం స్వామి వారి విగ్రహాన్ని ఉత్సవ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో మేల తాళాలు,మంగళ వాయిద్యాలు,బాణాసంచ కాల్పులు,విచిత్ర వేషధారణలు,నృత్యాలు మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించారు.అనంతరం గోదావరి జలాల్లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు తేజం అవార్డు అందుకున్న డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 2:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ డి.సత్యలత తెలుగు తేజం అవార్డు అందుకున్నారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా పలనాడు జిల్లాలో నిర్వహించిన తెలుగు తేజం అవార్డు మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద కుమార్ చేతులమీదుగా సత్య లత అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జగ్గంపేట ప్రభుత్వ కళాశాలలో ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

## లింగంపర్తి లో చవితి ఉత్సవాల సందర్భంగా అన్నదానం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 2:** మండల పరిధిలోని లింగంపర్తి గ్రామంలో సత్రం పంపు వీధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు కాలనీలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పలువురు నాయకులు, భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెద్దబాబు హాజరై వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు, భక్తులు, ప్రజలు వినాయక ఉత్సవం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ కు ఘన నివాళి





**గంగవరం, పెన్ పవర్ ,సెప్టెంబర్ 2 :**పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, గిరిజన ప్రాంతా అభివృద్ధికి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంతో కృషి చేశారని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి ,జడ్పిటిసి బేబీ రత్నం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యెజ్జు వెంకటేశ్వరరావు కొనియాడారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజలు సంక్షేమానికి రాజశేఖర్ రెడ్డి కృషి చేశారన్నారు. జడ్పిటిసి బేబీ రత్నం మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి రాజశేఖర్ రెడ్డి ఎనలేని సేవలు అందించారన్నారు. అలాగే ప్రజలకు విద్య వైద్యం అందించడంలో విశేషమైన కృషి చేశారన్నారు. మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందించారు. రంపచోడవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రకాష్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం జరిగింది అన్నారు.

ఈ ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కే గంగాదేవి, సర్పంచులు రామలక్ష్మి, మరిడమ్మ కామరాజు, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు పాయం వెంకటేశ్వర్లు, సంకురు దొర పార్టీ నాయకులు అప్పారావు, సుబ్రహ్మణ్యం, రామకృష్ణారెడ్డి , వై రామకృష్ణ , చిట్టిబాబు, మడకం చంద్రరావు, చిన్నాలదొర, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిడతమామిడిలో జరిగాయి. నియోజవర్గ నాయకుడు గొంప కొండబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి డాక్టర్ వైఎస్ఆర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ,కాంగ్రెస్ నాయకులు పెద్ద, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని ఊరేగింపు



**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 2** :నియోజకవర్గం లోని నల్లజర్ల లో డాల్ఫిన్ రోడ్ లో ఉన్న బాల సిద్ధి గణపతి 11వ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఉత్సవ కమిటీ సభ్యుల అధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ప్రతినిత్యం ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు.మేళ తాళాలు,మంగళ వాయిద్యాలు,నృత్యాలు,వేదమంత్రాల నడుమ గణపతి నిమర్జనం ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.ఉత్సవ కమిటీ సభ్యులంతా ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా ఒకే రకమైన ఏకరూపు దుస్తులను ధరించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పలువురికి ఆదర్శంగా నిలిచామన్నారు.అలాగే ప్రతినిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో భగవద్గీత పారాయణం సైతం చేయడం జరిగిందన్నారు.సభ్యులు ప్రతినిత్యం అక్కడ జరిగే పూజా కార్యక్రమాల్లో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొనే వారని కోడూరి తరుణ్,జక్కం శెట్టి మధు లు తెలిపారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 2:** జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ మండల అధ్యక్షులు కుంజం సిద్దు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు .నాయకులు కార్యకర్తలు వీర మహిళ భూముల విశాలాక్షి కూటమి నాయకులు మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ పాల్గొని భారీ కేకను కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు .అనంతరం మర్రిపాలెం గ్రామంలో కూడా జనసేన అధినేత పుట్టినరోజు వేడుకలు వర్షంలో కూడా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన వీర మహిళ భూముల విశాలాక్షి మాజీ ఎంపీపీ తీగల ప్రభ సత్యవేణి గణేష్ నాగు ప్రసాద్ కందల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు కాలువలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే.





**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 2:** ఏలేరు కాలువలో ప్రమాదవశాత్తు మరణించిన మృతుల కుటుంబాలను ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మంగళవారం పరామర్శించారు. ఏలేశ్వరం నగర పంచాయతీలోని 5వ వార్డ్ మందుల కాలనీకి చెందిన ఇద్దరు మహిళలు ఏలేరు ప్రధాన కాలువలో ప్రమాదవశాత్తూ పడి ప్రాణాలు కోల్పోయారు. కాలనీకి చెందిన పెంద్ర లక్ష్మి, పెంద్ర కుమారి అనే మహిళలు త్రాగునీరు కోసం కాలువ వద్దకు వెళ్లగా, అనుకోని పరిస్థితులలో నీటిలో జారిపడి , గల్లంతు అయ్యి మృతి చెందారు. ఈ విషాదకర ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, గ్రామస్థులు మృతదేహాలను వెలికితీసి ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలో మృతదేహాలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అక్కడి అధికారులతో మాట్లాడి, బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కష్టసమయంలో ప్రభుత్వం తమకు అండగా ఉందని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సత్యప్రభ బాధిత కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు.